






12:34 PM
FRIDAY, 12 MAR
India
LONGITUDE 80.8391° E 80°50'20"E
LATITUDE 16.3613° N 16°21'40"N



Lokal App
MADE IN INDIA
India's No.1 Local News App
Download from Google Play

# ఇన్ఫోసిస్ కు ఎంపికైన ఏజీ అండ్ ఎస్ జి ఎస్ విద్యార్థులు

Dasari Nataraju

12 మార్చి

74 వీక్షించారు

ఉయ్యూరు లోని ఏజీ అండ్ ఎస్ జి ఎస్ డిగ్రీ కళాశాలకు చెందినటువంటి తొమ్మిది మంది విద్యార్థినీ విద్యార్థులు ఇన్ఫోసిస్ కు ఎంపికయినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభలో భరద్వాజ్, నిహారిక, మణికంఠ, తస్లిమ్, నాగలక్ష్మి, మౌనిక, భువన, చంద్రిక, రేష్మలను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రత్యేక అధికారి కే సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ కన్వీనర్ వీ శ్రీరామ్ కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి టీ నాగ ప్రసాదరావు, కే శ్రీకాంత్, ఏపీ ఎస్ ఎస్ డి సి కోఆర్డినేటర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు

0 నచ్చింది
0 నచ్చలేదు
0 కామెంట్స్
13 వాట్సాప్
3 షేర్

# కొలువులు సాధించారు..!

**ఉయ్యూరుటౌన్, న్యూస్‌టుడే:** ఏజీఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఇన్ఫోసిస్‌లో కొలువులకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డి.బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వహించిన వివిధ రకాల పరీక్షల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారు. అనంతరం ఎంపికైన భరద్వాజ్, నిహారిక, మణికంఠ, తస్లీమ్, నాగలక్ష్మి, మౌనిక, భువన, చంద్రిక, రేష్మలను ప్రిన్సిపల్ అభినందించారు.



**ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ బాలకృష్ణ**

# ఏజీ అండ్ ఎస్‌జీఎస్ విద్యార్థులకు ఉద్యోగాలు


Cell: 96187 24444
11-30AM, 7-00PM 10-00PM
2-30PM
11-15, 2-30, 6-15, 9-30




ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ బాలకృష్ణ

**ఉయ్యూరు, మార్చి 12 :** ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాల తృతీయ సంవత్సరం బీఎస్సీ డిగ్రీ విద్యార్థులు బహుళజాతి సంస్థ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ తెలిపారు. సంస్థ ఇటీవల జరిపిన మూడు విడతల ఎంపికలో విద్యార్థులు భరద్వాజ్, నిహారిక, మణికంఠ, తస్లీమ్, నాగలక్ష్మి, మౌనిక, భువన, చంద్రిక , రేష్మలను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ కన్వీనర్ వి. శ్రీరామ్, కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి టి. నాగప్రసాదరావు, కె. శ్రీకాంత్. చైతన్య విద్యార్థులను అభినందించారు.